గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డిమరియు

గౌరవనీయ డాక్టర్ న్యాయమూర్తి శ్రీ.బి.శివ శంకర రావు

ఎఫ్.సి.ఏ. సంఖ్య.130/2015

తీర్పు: (గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

1955, హిందూ వివాహ చట్టం, సెక్షన్, 13బి క్రింద (క్లుప్తంగా 'చట్టం') ఇరువురి ఆమోదంతో తేది. 17-08-2006 నాటి వారి వివాహం రద్దు చేయవలెనని కోరుతూ, వారు వేసిన పిటిషన్ను, కుటుంబ న్యాయస్థానం, కం-IV అదనపు జిల్లా మరియు సెషన్సు న్యాయమూర్తి కొట్టివేస్తూ, ఓ.పి.నెం. 176/2014లో జారీ చేసిన తేది.31-10-2014 నాటి ఉత్తర్వు మరియు డిక్రీ వలన, వ్యధితులై భార్య మరియు భర్తలైన అప్పీలుదారులు నెంబరు.1 మరియు 2లు కుటుంబ న్యాయస్థానం చట్టం, 1948, సెక్షన్ 19 క్రింద ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

2. రెండవ వాది/భర్త, వారి వివాహము నుండి వెలువడు పూర్తి మరియు అంతిమ పరిష్కారము నిమిత్తం మొదటి వాది/ భార్యకు రెండవ వాది/భర్త రూ.2,00,000/- లు ఏర్పాటు చేయుటకు, అందులో నుండి క్రింది కోర్టు సమక్షంలో ఓ.పి. వేసిన తేదీన రూ.1,00,000/- చెల్లించునట్లుగా, మిగిలిన మొత్తం రూ.1,00,000/-లు, క్రింది కోర్టు పరస్పర అంగీకారంతో విడాకులు అమలు చేయు తేదీన చెల్లించుటకు, పరస్పర అంగీకారంతో ఒప్పందముతో, తేదీ.17-08-2006 నాటి వారి వివాహం రద్దు చేయుటకు కోరుతూ,చట్టంలోని సెక్షన్ 13-బి క్రింద, ఇరువురు అప్పీలుదారులు ద్వారా పైన చెప్పబడిన ఓ.పి. దాఖలు చేయబడినది. కానీ, తేది.31-10-

2014 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వు ద్వారా ఇరు పక్షముల వారు హాజరైనప్పుడు, ఇంతకు ముందుకు అంగీకరించినట్లు, రెండవ అప్పీలుదారు/భర్త రూ.100,000/-లు మిగిలిన మొత్తమును చెల్లించని కారణముపై, మొదటి అప్పీలుదారు/భార్య విడాకులు తిరస్కరించినందున క్రింది కోర్టు ఓ.పి.ని. కొట్టివేసెను. అందువలన, ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

**3.** వ్యాజ్యము పిలువబడినప్పుడు, ఇరు కక్షిదారులు వారి న్యాయ వాదులతో పాటుగా, కోర్టు సమక్షమున హాజరైనారు, ఇరు కక్షిదారులు గుర్తించబడినారు. మరియు ఇరు కక్షిదారులు ఒప్పుదల, దృష్ట్యా మరియు యోగ్యతలపై అప్పీలు పరిష్కారమును కోరినారు. అన్ని క్లెయిముల పూర్తియైన మరియు అంతిమ పరిష్కారము నిమిత్తం, నేడు నగదు రూపంలో మిగిలిన మొత్తము రూ.100,000/-లు రెండవ అప్పీలుదారు/భర్త నుండి స్వీకరించినట్లు మొదటి అప్పీలుదారు/భార్య కూడా అంగీకరించెను.

**4.** కె. ఓంప్రకాష్ మరియు కె. నళిని కేసులో ఈ కోర్టు ప్రకటించిన వైఖరి దృష్ట్యా, అప్పీలు *పరిష్కార* దశలోనే, పరస్పర ఒప్పుదాలతోనే, విడాకులు డిక్రీ పొందిన దృష్ట్యా, సెక్షన్ 13-బి (2) క్రింద నిర్ధేశించిన కాల పరిమితి వర్తించదు.

**5.** ఇరు కక్షిదారుల ఒప్పుదల దృష్ట్యా, ఈ అప్పీలు పరిష్కరించబడినది. ఆ క్రమంలో, విడాకులు డిక్రీ మంజూరు చేయడం ద్వారా ఓ.పి. నెం.176/2014 అనుకూలంగా పరిష్కరించబడినది. పరస్పర ఒప్పుదలపై, ఇరు కక్షిదారుల మధ్య వివాహం రద్దు చేయబడినది.

ఆ క్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి.

ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి. డాక్టర్. బి.శివ శంకర రావు

తేదీ.01.05.2015.